పలువురికి ఉచిత వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-కొత్తపేట

స్థానిక రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కొత్తపేట పెన్షనర్స్ భవనంలో ఉచిత కంటి, దంత వైద్యశిబిరంలో పలువురికి వైద్యపరీక్షలు బుధవారం నిర్వహించారు. పెన్షనర్స్ సంఘ అధ్యక్షులు ఏడిద సత్తిరాజు శిబిరాన్ని ప్రారంభించారు. అమలాపురం ఆయుష్ డెంటల్ కేర్ వైద్యులు డాక్టర్ సజన్ ఆనంద్ గుబ్బల, అసోసియేట్ ప్రొఫెసర్ ఓరల్ మాక్సిల్లో ఫేషియల్ సర్జన్, ఇంప్లాంటలజిస్ట్, డాక్టర్ దుర్గ శ్రీ డెంటల్ సర్జన్‌తో పాటు రాజమహేంద్రవరం అకిరా వైద్య సిబ్బంది కిరణ్, సురేష్, వెంకటేష్ రోగులను పరీక్షలు నిర్వహించారు. కంటి పంటి వైద్యంపై అవగాహన కల్పించడంతోపాటు అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశామని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యదర్శి అజ్జరపు వెంకట సుబ్బారావు తెలిపారు. కార్యక్రమంలో సంఘ అసోసియేట్ అధ్యక్షులు మాకే నరసింహ మూర్తి, కోశాధికారి ఎస్‌వి.రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

రుణాల మంజూరులో జాప్యం తగదు

● జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా

ప్రజాశక్తి-అమలాపురం

బ్యాంకర్లు, అధికారులు పూర్తి సమన్వయంతో ప్రభుత్వ ప్రాధాన్యత బ్యాంకు రుణంతో ముడిపడి ఉన్న పంట రుణాలు విద్య రుణాలు, చిన్న సూక్ష్మ మధ్య తరహా పరిశ్రమలు స్థాపన తదితర రుణాలను సకాలంలో అందించాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా స్పష్టం చేశారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు బ్యాంకర్లతో జిల్లా సంప్రదింపుల కమిటి, జిల్లాస్థాయి సమీక్ష కమిటీ మూడవ త్రైమాసికానికి సమావేశాలు ఆయన అధ్యక్షతన నిర్వహించారు.గత సమావేశంలో తీసుకొని నిర్ణయాలపై చేపట్టిన చర్యలు వార్షిక రుణ ప్రణాళిక ప్రాధాన్యత, వీకర్స్ సెక్షన్ రుణాలు కల్పన చిన్న తరహా పరిశ్రమలకు రుణాల కల్పన, విద్యా రుణాలు కల్పన, వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాలు, రుణ కల్పన రికవరీ అంశాలు తదితర అంశాలను సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా పైలెట్ ప్రాజెక్టుగా కౌలు రైతులకు పూచికత్తులేని వ్యక్తిగత రుణాలు


బ్యాంక్ అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

మాదిరిగా పంట రుణాలు రుణాలు మంజూరుకు మార్గదర్శ కాలు రూపొందించారన్నారు. జిల్లా సహకార కేంద్ర బ్యాంకు వారు పది మండలాలలోని రెండు గ్రామాలు చొప్పున ఎంపిక చేయనున్నారని ఆయన తెలిపారు. గ్రామ స్థాయిలో ఆర్ బి కె సిబ్బంది, రెవెన్యూ అధికారులు బ్యాంకర్లు గ్రామంలోని కౌలుదారు రైతులందరితో సమావేశాన్ని ఏర్పాటు చేయాలని వారి రుణ వినియోగం, తిరిగి చెల్లించే సమయపాలనపై మార్గదర్శకాలను వివరించాలన్నా రు. రుణం రికవరీ సమయంలో రుణం విషయంలో ఇబ్బందులు ఎదురైతే ఆర్ఆర్ చట్టం విధివిధానాలను రెవెన్యూ అధికారులు వివరిస్తారన్నారు. రైతుల వారీగా డేటా సేకరణ మరియు గ్రామంలో అందుబాటులో ఉన్న మొత్తం రైతుల సంఖ్య ఆర్‌బికె రెవెన్యూ సిబ్బంది ద్వారా ఖరారు చేయబడుతుందన్నారు. క్షేత్రస్థాయిలో విఆర్ఒ, విఎఒ ద్వారా ధ్రువీకరించబడిన రైతు వ్యక్తిగత ఆదాయంలో గరిష్టంగా 60శాతం గరిష్ట పరిమితి రూ.1 లక్ష వరకు ఫైనాన్స్ పరిమాణంగా ఉంటుందన్నారు ఇప్పటికే ఉన్న నిబంధనల ప్రకారం సంబంధిత బ్యాంకుల ద్వా రా వడ్డీ రేటు ఖరారు చేయబడు తుందన్నారు. జిల్లాలో 302 స్వయం సహాయక సంఘాలకు రూ.34 కోట్ల మేర బ్యాంకు లింకేజీ రుణాల ను ఈ సందర్భంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్‌బిఐ లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ అనిల్ కుమార్, యు బి ఐ రీజినల్ హెడ్ కెఎన్‌వి. చిన్నారావు, లీడ్ మేనేజర్ లక్ష్మీప తిరావు, డిఆర్‌డిఎ పీడీ వి.శివశంకర్ ప్రసాద్, ఎపి డిఎం.జిలాని, పరిశ్రమ శాఖ ఎడి శివరాం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

కొబ్బరి ఆధారిత పరిశ్రమలపై అవగాహన

ప్రజాశక్తి -అమలాపురం

జిల్లా ప్రాంతం నాణ్యమైన కొబ్బరి పంటకు పెట్టింది పేరని, కొబ్బరి ఆధారిత కొబ్బరి విలువ ఆధారిత పరిశ్రమల స్థాపనకై మార్చి 3న స్థానిక అంబేద్కర్ భవన్ నందు అవగాహన సదస్సు కార్యశాల నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. బుధవారం అయన బ్యాంకర్ల సమావేశంలో మాట్లాడుతూ కొబ్బరి ఆధారిత పీచు ఆధారిత పరిశ్రమలు మినహా కొబ్బరి విలువ ఆధారిత పరిశ్రమలు స్థాపనకై ఆసక్తి వున్న ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను స్వయం సహాయక సంఘాల నుంచి ఈ రంగం లో ఆసక్తి గల వారు మార్చి 3న స్థానిక అంబేద్కర్ భవన్లో ఉదయం 10:30 గంటలకు ప్రారంభమయ్యే వర్క్ షాప్ లో పాల్గొని సాంకేతిక పరి జ్ఞానాన్ని అన్వయించుకుని అవ గాహనను పెంపొందించుకుంటూ పరిశ్రమల స్థాపనకు ముందుకు వస్తే అన్ని విధాలుగా ప్రోత్సహించడం జరుగు తుందన్నారు. అలాగే మార్కెటిం గ్ అవసరమైన సౌలభ్యాన్ని సిడిబి కల్పిస్తుందన్నారు. పరిశ్రమ స్థాపన కు అవసరమైన ఔత్సాహిక పారిశ్రా మికవేత్తలు ఎంపిక, ఇతర సహాయ సహకారాలను ఉద్యాన, పరిశ్ర మలు, పేదరిక నిర్మూలన సంస్థ, మెప్మా సిడిబి ద్వారా పూర్తిస్థాయిలో అందిస్తాయని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికే కొబ్బరి ముడి పదార్థాల ఆధారంగా విలువ ఆధారితంగా మార్చేం దుకు 13 రకాల కార్యక్రమాలు గుర్తించామన్నారు. స్థానికంగా కొబ్బరి పంట సాగుపై ఆధారిత పనులలో కొనసాగుతున్న వారు కూడా ఈ రంగాన్ని ఎంచుకొని ముందుకు వస్తే చిన్న తరహా మధ్య తరహా పరిశ్రమల స్థాపనకు అన్ని విధాలుగా ప్రోత్సహించి చేయూత ను అందిస్తామన్నారు.

'చలో ఢిల్లీ' విజయవంతానికి పిలుపు

ప్రజాశక్తి-అమలాపురం

ఏప్రిల్ 3న కేంద్ర ప్రభుత్వ విధానాలు వ్యతిరేకిస్తూ 'చలో ఢిల్లీ' సిఐటియు ఆల్ ఇండియా పిలుపునిచ్చారని ఆ పిలుపును జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి జి.దురా ప్రసాద్ పిలుపునిచ్చారు. అమలాపురం మండలం సిఐటియు అనుబంధ సంఘాల ప్రజా సంఘాల ముఖ్య నాయకులు సమావేశం అమలాపురం ఎంప్లాయీస్ హోమ్ వద్ద బుధవారం భువనేశ్వర్ అధ్యక్షతన జరిగింది. సమావేశానికి దుర్గాప్రసాద్ ప్రతినిధిగా హాజరయ్యి ఈ మధ్యకాలంలో కార్మిక వర్గం పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దాడి ఏ విధంగా జరుగుతుందో వివరించారు. 2023-24 సంవత్సరానికి సంబంధించి ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మిక వర్గానికి ఎటువంటి నిధులు కేటాయించకపోవడం కార్మిక వర్గం పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఉన్నటువంటి శ్రద్ధ ఏ విధంగా ఉన్నదో రుజువైందని అన్నారు. మార్చి 4న అమలాపురం సిఐటియు మండల మహాసభ ఎంప్లాయీస్ హోం వద్ద మధ్యాహ్నం రెండు గంటలకు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆశ, అంగన్‌వాడి, మిడ్డే మిల్, బేవరేజ్ హమాలి, బిల్డింగ్ కార్మికులు సంఘాల ముఖ్య నాయకులు సువర్ణ, బి.మణిమాల,


మాట్లాడుతున్న సిఐటియు నాయకులు దుర్గాప్రసాద్

కుడుపూడి దుర్గ, డి.ఆదిలక్ష్మి, కెవివి.సత్య నారాయణ, మల్లేశ్వరరావు, భీమల్ శీను, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు పథకాలు అందేలా కృషి

ఎమ్ఎల్‌సి అభ్యర్థి బొమ్మి ఇజ్రాయిల్

ప్రజాశక్తి-అమలాపురం

సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందేలా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఎమ్ఎల్‌సి అభ్యర్థి బొమ్మి ఇజ్రాయిల్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ సామాన్యుడునైన తనను శాసన మండలి వరకు తీసుకెళ్లిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందనీ అన్నారు. తనకు ఈ అవకాశం వచ్చే లా కృషి చేసిన రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పినిపే విశ్వరూప్, ఎంపీ చింతా అనురాధ, బాపట్ల ఎంపీ నందిగం సురేష్‌కు తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి

● డిఇఒ కమలకుమారి

ప్రజాశక్తి-అమలాపురం

టెన్త్ పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు నూరుశాత ం ఉత్తీర్ణత సాధించాలని డిఇఒ కమల కుమారి అన్నారు. కొంకాపల్లి జెఎన్.మునిసిపల్ హైస్కూల్‌ను ఆమె బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. టెన్త్ విద్యార్థుల నోటు పుస్తకాలను పరిశీలించి, సిలబస్ విషయాల్ని అడిగి తెలుసుకున్నారు. తరువాత ఎనిమిదవ తరగతి విద్యార్థులను బైజుస్ ట్యాబ్స్ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎవరైతే ఎక్కువ సమయాన్ని వినియోగించి బైజుస్ ను చూశారో, వారిని పలు ప్రశ్నలు వేసి వివరాలు తెలుసుకున్నారు. బైజుస్ వల్ల ఉప యోగాలను విద్యార్థులకు తెలియజేశారు. మిడ్ డే మీల్స్


మధ్యాహ్నం భోజనం ఏర్పాట్లు పరిశీలిస్తున్న డిఇఒ

కి సంబంధించి తగిన వివరాలు అడిగి తెలుసుసుకున్నారు,. డిసిఇబి సెక్రెటరీ బి.హనుమ ంతరావు, అమలాపురం ఎంఇఒ జి.సూర్య ప్రకాష్ రావు, హెచ్‌ఎం కె.ఘన సత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గోపవరం సమస్యల పరిష్కారానికి డిమాండ్

ఒఎన్‌జిసి వాహనాలను అడ్డుకున్న గ్రామస్తులు

ప్రజాశక్తి -ఉప్పలగుప్తం

తమ గ్రామ సమస్యలను పరిష్కరిస్తామని ఒఎన్‌జిసి అధికారులు హామీ ఇచ్చి పరిష్కరించ లేదం టూ గోపవరం గ్రామస్తులు ఆ గ్రామంలో బుధవారం ఒఎన్‌జిసి వాహనాలను అడ్డుకొని నిలుపుదల చేశారు. గ్రామం నుంచి సుమారు 30 ఏళ్లగా చమురు, సహజవాయువు లను తరలిస్తూ గ్రామాభివద్ధిని పట్టించుకోవడం లేదని ఇటీవల తహశీల్దార్ కు గ్రామస్తులు పలు సమస్యలపై వినతిపత్రం ఇచ్చామన్నారు. వారం రోజుల్లో సమాధానం చెప్పాలని కోరామన్నారు. ఇప్పటికి ఆరు నెలలు పూర్తి కావాస్తున్నా ఒక్క సమస్య కూడా పరిష్కరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాన్ని అసలు పట్టించుకోలేదని విసుగుచెందిన గ్రామస్తులు ఆందోళన చేపట్టాల్సిన


ఒఎన్‌జిసి అధికారుల తీరుపై ఆందోళన చేస్తున్న గ్రామస్తులు

అవసరం వచ్చిందన్నారు. ఒఎన్‌జిసి వాహనాలు ఈ మార్గం లో ప్రయాణించడం నిషేధం అని బ్యానర్ తో ఆందోళనకు దిగారు. ఆందోళనలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు ఆకుల శ్రీను, కుంచే బాబులు, పెమ్మిరెడ్డి సురేష్, కుంచే వెంకటేశ్వరావు, ఆకుల నాగేశ్వరావు, కోట చిట్టియ్య, నాయుడు కొండలరావు, ఊటాల భాస్కరరావు, నేదునూరి నాగు తదితరులు పాల్గొన్నారు.

పిహెచ్‌సిలో వ్యాక్సినేషన్

ప్రజాశక్తి-మండపేట

స్థానిక పట్టణ పిహెచ్‌సిలో వ్యాక్సినేషన్ డే సందర్భంగా బుధవారం చిన్నారులకు వైద్య ఆరోగ్య సిబ్బంది వ్యాక్సినేషన్ వేశారు. వైద్యులు డాక్టర్ స్పందన మాట్లాడుతూ ప్రాణాంతక వ్యాధులు సోకకుండా వ్యాధి నిరోధక టీకాలు చిన్నారులకు తప్పనిసరిగా వేయించాలన్నారు. వేసవిలో అధిక ఉష్ణోగ్రత నేపథ్యంలో మంచి నీరు అధికంగా తీసుకోవాలన్నారు. 23 మందికి చిన్నారులకు వైద్య సిబ్బంది వ్యాక్సిన్ వేశారు.


చిన్నారులకు వ్యాక్సిన్ వేస్తున్న వైద్య ఆరోగ్య సిబ్బంది



నిర్మలాకుమారి చిత్రపటం వద్ద నాయకుల నివాళి

నిర్మలా కుమారి సేవలు మరువలేనివి

ప్రజాశక్తి - ఆలమూరు

ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన వైసిపి మహిళ నేత కొల్లి నిర్మలా కుమారి సేవలు మరువలేనివని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్ఎల్ఎ బండారు సత్యానందరావు అన్నారు. కుటుంబ సభ్యులను బుధవారం మండల నాయకులతో కలిసి పరామర్శించారు. ముందుగా నిర్మలా కుమారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఆయన వెంట టిడిపి నేతలు సలాది నాగేశ్వరరావు, వైట్ల శేషుబాబు, ఆ పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి కప్పల సునీల్, ఎమ్ఆర్‌పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్ము నారాయడు, సిర్రా నాగరాజు, తేజ, లంక వినయ్ తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



ఏపిలో... ఇప్పటికీ మిమ్మల్ని
నిత్యం తలచుకుంటున్నారు.. ప్రభూ..!

జూనియర్ విద్యార్థులకు ఆత్మీయ స్వాగతం

ప్రజాశక్తి-కొత్తపేట

విశ్వకవి వేమన ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు జూనియర్ విద్యార్థులకు ఆత్మీయ స్వాగతం పలికారు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కెపి.రాజు అధ్యక్షతన సీనియర్ విద్యార్థులు అందరూ జూనియర్ విద్యార్థులకు స్వాగతం పలికారు. ఆటపాటలతో కళాశాలలో పండగ వాతావరణం తీసుకొచ్చారు కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు ఏర్పాటుచేసిన ఆత్మీయ స్వాగతం కళాశాలలో జరుగుతున్న సాంప్రదాయమన్నారు. కార్యక్రమాల ద్వారా కళాశాల సాంస్కృతి, సాంప్రదాయాలకు ముందుకు తీసుకువెళ్లే అవకాశం మరింత బలపడుతుందని సభాముఖంగా తెలియజేశారు. సీనియర్ విద్యార్థులు ఏర్పాటుచేసిన ఈ ఆత్మీయ స్వాగతంలో అధ్యాపకులు తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. జూనియర్ విద్యార్థులు కూడా ఈ ఆత్మీయ స్వాగతంలో తమ స్పందనను తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్ ప్రిన్సిపల్ ఎస్.అరుణ్ కుమార్, అధ్యాపకులు రమాదేవి, పవన్


విశ్వకవి వేమన ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లో డ్యాన్స్ చేస్తున్న విద్యార్థునులు

కుమార్, డాక్టర్ జి.శ్రీనివాసులు, డాక్టర్ డిసిహెచ్ పాపారావు, డాక్టర్ కె.సత్యనారాయణ, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

'సామాజిక న్యాయానికి నిలువుటద్దం సిఎం జగన్'

ప్రజాశక్తి-మండపేట

ప్రభుత్వం 18మందికి ఎమ్ఎల్‌సి పదవులు కేటాయించగా అందులో 14మంది ఎస్‌సి, బిసిలు ఉండటం సిఎం జగన్ సామాజిక న్యాయానికి నిలువుటద్దమని ఎమ్ఎల్‌సి తోట త్రిమూర్తులు అన్నారు. బుధవారం స్థానిక వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైసిసి రాష్ట్ర నాయకులు వేగుళ్ల పట్టాభి రామయ్య చౌదరి, రెడ్డి రాజబాబులతో కలిసి ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో సామాజిక న్యాయం అంటూ ఓట్లు దండుకున్నారే తప్ప వారు చేసిందేమి లేదని అన్నారు. ఈ కులాల పట్ల గత ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. మన జిల్లాకు చెందిన బిసి నేత కుడిపూడి సూర్యనారాయణ, ఎస్‌సినేత బొమ్మి ఇశ్రాయెల్ లకు ఎమ్ఎల్‌సి పదవులు కేటాయించి ఆయా కులాలకు తగిన ప్రాధాన్యం కల్పించారన్నారు. కృష్ణా జిల్లా గన్నవరంలో జరిగిన సంఘటన గురించి పూర్తిగా తెలియకుండానే స్థానిక టిడిపి నాయకులు ప్రకటనలిస్తున్నారన్నారు. సమావేశంలో వైసిపి నాయకులు పోతంశెట్టి వరప్రసాద్, ముమ్మిడివరపు బాపిరాజు, పిల్లా వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

భీమేశ్వరస్వామి హుండీ ఆదాయం రూ.19.56 లక్షలు

ప్రజాశక్తి-రామచంద్రపురం

ద్రాక్షారామ భీమేశ్వర స్వామి హుండీల్లో సొమ్మును బుధవారం లెక్కించారు. 79 రోజులకు రూ. 19,56,007 ఆదాయం లభించినట్లు ఆలయ ఇఒ పి.తారకేశ్వర రావు తెలిపారు. కార్యక్రమంలో దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ విజయలక్ష్మి, రామచంద్రపురం డివిజన్ ఇన్‌స్పెక్టర్ ఆర్. బాలాజీ రామ్‌ప్రసాద్, రెవెన్యూ శాఖ, స్వామి వారి సేవా సంఘం అనపర్తి, తాపేశ్వరం యాత్రికులు, అర్చకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు .


దాతలకు స్వామివారి చిత్రపటం అందిస్తున్న దృశ్యం

ఓపెన్ ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-మండపేట

మండపేట, రాయవరంలలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మండపేటలో ఓపెన్ స్కూల్ ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ అత్తిలి శ్రీనివాస్, డివివి.నాగేశ్వరరెడ్డిలు బుధవారం తెలిపారు. టెన్త్ పాసైన విద్యార్థులు, ఇంటర్మీడియట్ మధ్యలో మానేసిన విద్యార్థులు ఈ నెల 26వ తేదీ లోపు దరఖాస్తులు అందజేయాలన్నారు. మరింత సమాచారం కోసం కళాశాల అధ్యాపకులను సంప్రదించాలన్నారు. **ఆలమూరు** పదో తరగతి పాసై వారు, ఇంటర్మీడియట్ చదువుతూ మధ్యలో మానేసిన విద్యార్థులు కొరకు బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ ఎపిఓఎస్ఎస్ ద్వారా చదువుకునేందుకు అవకాశాలు కల్పించారనికొత్తూరు సెంటర్లో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్‌వి..ప్రసాద్ రెడ్డి అన్నారు. ఆయన బుధవారం మాట్లాడుతూ ఓపెన్ స్కూల్ ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ నెల 26 లోపు దరఖాస్తులను స్థానిక కళాశాల్లో ఆన్లైన్ ద్వారా విద్యార్థులు తమ వివరాలు అందజేసి నమోదు చేయించుకోవాలన్నారు. **ముమ్మిడివరం** ఇంటర్మీడియట్ చదువు నిలిపివేసిన వారిని ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ ద్వారా ప్రవేశ పెట్టిన ఓపెన్ స్కూల్లో ప్రవేశం పొంది విద్యను కొనసాగించుకోవాలని ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని డాక్టర్ మోకా గణపతి రావు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్‌వి మంగారామ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పదవ తరగతి పాసైన విద్యార్థినీ, విద్యార్థులు 2022-2023 విద్యా సంవత్సరనికి ఇంటర్ ప్రథమ సంవత్సరం జాయిన్ అయి అర్ధంతరంగా మానేసిన వారిని దష్టిలో ఉంచుకుని ఓపెన్ స్కూల్ అవకాశం కల్పించారన్నారు. విద్యార్థులు ఈ నెల 26 లోపు డాక్టర్ ఎంజీయర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు సంప్రదించి సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ కోరారు.

ఎంఎల్ఎ వేగుళ్లకు మాజీ ఎంపీ హర్ష పరామర్శ

ప్రజాశక్తి-మండపేట

కాలి గాయం కారణంగా ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఎమ్ఎల్ఎ వేగుళ్ల జోగే శ్వరరావును అమలాపురం మాజీ ఎంపి జివి .హర్షకుమార్ బుధవారం పరా మర్శించారు. అనపర్తి నుండి రాజ మహేం ద్రవరం మార్గమధ్యలో జరిగిన రోడ్డు ప్రమా దంలో క్షతగాత్రులను హర్ష కుమార్ ఆయన సొంత కారు ఎక్కించుకుని రాజ మహే ంద్రవరంలో ఒక ప్రైవేటు తీసుకువెళ్లారు.


ఎంఎల్ఎను పరామర్శిస్తున్న హర్షకుమార్

శ్రీశ్రీ రచనలు స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి-అమలాపురం

రెడ్ బుక్ డే సందర్భంగా అమలాపురం యుటియఫ్ హోమ్ లో బుధవారం శ్రీ శ్రీ రచించిన మహాప్రస్థానం పుస్తక అధ్యయనం జరిగింది. నాయ కులు మాట్లాడుతూ నాడు శ్రీ శ్రీ రచించిన కవితలు గేయాలు ప్రపంచాన్ని కుదిపేశాయన్నారు. ఆయన రచనలు స్ఫూర్తి దాయకంగా నిలిచాయన్నారు. ఈ రచనలు కార్మిక వర్గాన్ని ఐక్యం చేయడంలో ఎంతో దోహదపడ్డాయన్నారు. ప్రతి ఒక్కరూ మహాప్రస్థానం చదవాలని ఆయన స్ఫూర్తితో కార్మికులు మరింత చైతన్యం చెంది దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు, సిఐటియు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. ముందుగా శ్రీశ్రీ రచించిన కవితలను గేయాలను సఖిలే సూర్యనారాయణ, జల్లి సత్యనారాయణ, పశ్చిమాల వసంత కుమార్, గుదే దుర్గాప్రసాద్ చదివి వినిపించారు. బి. భువనేశ్వరి, మణిమాల సువర్ణ సత్యనారాయణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాసంఘాల నాయకులు


మంత్రి విశ్వరూప్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న రమేష్ బాబు తదితరులు

మంత్రిని కలిసిన చేనేత సహకార ఉత్పత్తి సంఘం

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

రంగాపురం రామలింగేశ్వర చేనేత సహకార ఉత్పత్తి సంఘం నూతన కార్యవర్గ ఛైర్మన్, సభ్యులు బిసి కార్పొరేషన్ డైరెక్టర్ కరెళ్ళ రమేష్ బాబు ఆధ్వర్యంలో బుధవారం మంత్రి పినిపే విశ్వరూప్ ని కలిసి సత్కరించారు. ఛైర్మన్ కరెళ్ళ శివ శంకర సుబ్రహ్మణ్యేశ్వరరావు మాట్లాడుతూ తనకు అవకాశం ఇచ్చిన మంత్రి పినిపే విశ్వరూప్ కి ధన్యవాదాలు తెలుపుతూ చేనేత సంఘ ప్రతిష్టకు మరింత కషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో సభ్యులు పాలాటి ఆదినారాయణ, కరెళ్ళ మహేష్, వాస భాస్కరరావు, సోరపల్లి మాచర సత్యవేణి, మాజీ ఛైర్మన్ అక్కిశెట్టి మల్లిబాబు, చేనేత సంఘ సెక్రటరీ కరెళ్ళ నాగరాజు, గ్రామ సచివాలయ కన్వీనర్ అక్కి శెట్టి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వే రాళ్ల పనుల పరిశీలన

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

పడమర ఖండ్రికలో జరుగుతున్న రీ సర్వే రాళ్ల పాతు పనులను బుధవారం రామచంద్రపురం ఆర్‌డిఒ సింధు సుబ్రహ్మణ్యం పరిశీలించారు. ఆమె అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. సకాలంలో పనులు వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆర్‌డిఒ వెంట తహశీల్దార్ కె.సూర్యారావు, ఎంపిడిఒ ఎం.రామకష్ణారెడ్డి, మండల వ్యవసాయ అధికారి రమేష్ కుమార్, ఎన్ఆర్ఇజిఎస్ జెఇ సుబ్రహ్మణ్యం, సర్వేయర్ నాగేశ్వరరావు , రీసర్వేర్ డిటి శ్రీరామ్, విఆర్ఒలు, గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు.

రాళ్ల ఏర్పాటుపై ఉపాధి సిబ్బందికి అవగాహన

ఆలమూరు చొప్పెళ్ల, బడుగువానిలంక లకు చెందిన భూముల్లో సరిహద్దుల కోసం భూసర్వే రాళ్ల ఏర్పాటు కోసం ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, తహశీల్దార్ జెడి.కిషోర్ బాబు, ఎంపిడిఒ కె.జాన్ లింకన్, డిటి జానకి రాఘవ, ఇఒపిఆర్‌డి రాజ్ కుమార్‌లు సంయుక్తంగా బుధవారం ఉపాధి సిబ్బందికి అవగాహన కల్పించారు. సర్వే రాళ్ల వేసేటప్పుడు సంబంధిత రైతులు అందుబాటులో ఉండాలన్నారు. ఇప్పటికే తయారైన భూ స్వభావ మ్యాప్ ద్వారా రోవర్ చెకింగ్ చేస్తూ పనులు జరుగుతాయన్నారు. గతంలో ఒకే సర్వే నంబర్లో ఎక్కువ మంది రైతులు ఉండేవారన్నారు. ఇప్పుడు వారందరికీ విడివిడిగా అంటే ప్రతి రైతుకు ఎల్పిఎంలు ఇవ్వడం జరిగిందన్నారు. ఎంఎన్ఆర్ఇజిఎస్, పంచాయతీ రాజ్, రెవెన్యూ, సర్వే వంటి శాఖల సంయుక్త ఆధ్వర్యంలో పనులు జరుగుతున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి తోరాటి రాంబాబు, వైసిపి నేతలు దూలం సత్తిబాబు, జాంపోలు మాణిక్యం, టెక్నికల్ అసిస్టెంట్ అండ్ జెఇఎఫ్‌ఎసి వి.కామత్ రామచంద్రరావు, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

మార్చి 3న వాహనాల వేలం

ప్రజాశక్తి-అమలాపురం

జిల్లా పరిధిలో గల వివిధ కారణాలతో పట్టుపడిన వాహనాలను వేలం వేయునట్లు జిల్లా రవాణా శాఖ అధికారి ప్రతాప్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా రవాణా కార్యాలయం వద్ద మార్చి 3న వేలం ప్రారంభిస్తారన్నారు. వేలంలో పాల్గొనే వారు, ఒరిజినల్ ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ తీసుకొనిరావలెనని తెలిపారు. ధరావత్తు సొమ్ము ను జమ చేసి, వేలంలో పాల్గొనవలసి ఉందన్నారు.

అంగరలో రాట ముహూర్తం

ప్రజాశక్తి -కపిలేశ్వరపురం

అంగరలో వేణుగోపాల స్వామి కల్యాణోత్సల్లో భాగంగా బుధవారం పందిరి రాట ముహూర్తం చేశారు. మార్చి 2న నుంచి జరిగే కల్యాణోత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు, ఇఒ ఎఎస్‌బి జె.రామలింగం తెలిపారు.

అన్నదాన నిధికి విరాళం

ప్రజాశక్తి - అయినవిల్లి

అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి వారిని బుధవారం అమలాపురం అర్డిఒ సతీమణి లక్ష్మీకుమారి దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం నిత్యాన్నదాన నిధికి రూ.1,11,116 విరాళంగా ఇచ్చినట్లు ఇఒ సతీష్ రాజు తెలిపారు వీరికి ఆలయ ప్రధాన అర్చకులు సురేష్ వేద ఆశీర్వచనం అందజేసి, శేష వస్త్రములతో సత్కరించి, స్వామి వారి చిత్రపటాన్ని బహూకరిచారు.

బాధితునికి ఆర్థిక సాయం

ఆలమూరు : గుమ్మిలేరుకు గ్రామానికి చెందిన బుంగ రాజబాబు కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయం తెల్సుకున్న సర్పంచ్ రాంబాబు బుధవారం రాజబాబు కుటుంబానికి సాయంగా నిత్యావసర సరుకులు, రూ.3వేల నగదును అందించి ఓదార్చారు . ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సభ్యుడు వేల్పూరి సూరయ్య పాల్గొన్నారు.

ఉపాధి పనుల పరిశీలన

ఉప్పలగుప్తం : గొల్లవిల్లి పంచాయతీ పరిధిలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను సర్పంచ్ జొన్నాడ శ్రీదుర్గ బుధవారం పరిశీలించారు. కూలీల మస్తర్ హాజరును సర్పంచ్ తనిఖీ చేశారు. గ్రామంలో కూలీలకు ఎన్ని పని దినాలు పనులు కల్పిస్తున్నారని, ఫీల్డ్ అసిస్టెంట్ ఎం.ధనలక్ష్మిని ఆమె అడిగి తెలుసుకున్నారు. ప్రతివారం వేతనాలు సక్రమంగా అందుతున్నాయా అని ఉపాధి కూలీలను సర్పంచ్ శ్రీదుర్గ అడిగి తెలుసుకుని సంతప్తిని వ్యక్తం చేశారు. వైసిపి నాయకుడు జొన్నాడ చిన్ని,పంచాయతీ కార్యదర్శి పరమట సాయిబాబు ఉన్నారు.

సెంట్రల్ జైలుకు టిడిపి నేత పట్టాభి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

గన్నవరం నియోజకవర్గంలో టిడిపి కార్యాలయంపై దాడి, విధ్వంసం ఘటనల నేపథ్యంలో అరెస్టయిన టిడిపి నాయకులు కొమ్మారెడ్డి పట్టాభిరామ్‌ను పోలీసులు బుధవారం రాజమహేంద్రరం సెంట్రల్ జైలుకు తరలించారు. తొలుల ఆయన్ని కోర్టులో హాజరుపరిచారు. రిమాండ్ నిమిత్తం ఆయిన్న గన్నవరం సబ్‌జైలుకు తరలించాలని న్యాయమూర్తి ఆదేశించారు. ఆ జైలులో ఖాళీ లేకపోవడం, వసతులు లేకపోవడంతో వేరే జైలుకు తరలించాలని పోలీసులు న్యాయమూర్తిని అభ్యర్థించారు. ఈ మేరకు పట్టాభితో పాటు మరో 11 మంది టిడిపి నాయకులను పోలీసులు సెంట్రల్‌జైలుకు తీసుకొచ్చారు. ఈ సమయంలో కనీసం మీడియాను సైతం అనుమతించలేదు. వారిని తీసుకొచ్చిన పోలీసు వాహనం సెంట్రల్ జైలులో ప్రవేశించగానే ప్రధాన ద్వారాన్ని మూసివేశారు.


కిరాణా షాపును ప్రారంభిస్తున్న సురేష్‌కుమార్

'చేదోడు'ను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి -సామర్లకోట

చేదోడు పథకం ద్వారా అందిస్తున్న రూ.10 వేలను అందరూ సద్వినియోగం చేసుకుని చిరు వ్యాపారుల ద్వారా వారి కుటుంబానికి అండగా ఉండాలని 31వ వార్డు కౌన్సిలర్ పాగా సురేష్ కుమార్ అన్నారు. బుధవారం స్థానిక 31 వార్డ్‌లో భాస్కర్ కాలనీలోని ఒక మహిళతో ఏర్పాటు చేసుకున్న కిరాణా షాపును ఆయన ప్రారంభించారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

ప్రజాశక్తి - తాళ్లరేవు

తాళ్ళరేవు కేశవస్వామి బైపాస్ కాలనీలో ఉన్న శ్రీ విజయ కనకదుర్గాదేవి అమ్మవారి ఆలయ వార్షికోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. వేద పారాయణం, మహా చండీయాగంతో ఆలయ ప్రాంగణం కిట కిట లాడింది. అనంతరం అన్నదానం నిర్వహించారు.

చంద్రబాబును విమర్శించే అర్హత లేదు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

జగన్ రెడ్డి బినామీగా ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా వనరులను దోచుకుతింటున్న కాకినాడ ఎంఎల్ఎ ద్వారంపూడికి చంద్రబాబును విమర్శించే అర్హత లేదని కాకినాడ సిటీ మాజీ ఎంఎల్ఎ టిడిపి పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వనమాడి కొండబాబు బుధవారం ఒక ప్రకటనలో విమర్శించారు. చంద్రశేఖర్ రెడ్డి అవినీతి అక్రమ వ్యాపారాలపై పెద్దాపురంలో చంద్రబాబు మాట్లాడిన మాటలు అన్నీ వాస్తవాలేనన్నారు. జగన్ రెడ్డి అండదండలతో పేదవాడుకు అందాల్సిన రేషన్ బియ్యం ఇతర దేశాలకు తరలించి ద్వారంపూడి వేల కోట్లు సంపాదించాడని, మైనింగ్, మట్టి, ఇసుక, మాదకద్రవ్యాల సరఫరా వంటి అక్రమ వ్యాపారాలతో ద్వారంపూడి వేలకోట్ల రూపాయలు దోచుకుతింటూ అధికారం బలం, ధన బలంతో డ్రగ్స్ మత్తులో చంద్రబాబు, లోకేష్ బాబుపై సవాళ్లు విసురు తున్నట్టు చెప్పారు. ఎంతో పేరు ప్రతిష్టలు ఉన్న కాకినాడ పోర్టు నేడు ద్వారంపూడి అక్రమ వ్యాపారాలతో అప్రతిష్ట పాలు చేశాడన్నారు. ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి చేసే అక్రమ వ్యాపారాలను గతంలో అనేకసార్లు బయట పెట్టామని, వాటన్నింటినీ నిరూపించడానికి టిడిపి సిద్ధంగా ఉందన్నారు.

సువార్త రాజుకు ఘన స్వాగతం

సామర్లకోట : ఇజ్రాయిల్ దేశంలో 50వ సారి పర్యటించి సామర్లకోటకు చేరుకున్న పాస్టర్ ఈలి సువార్త రాజుకు ట్రూ గాస్పల్ చర్చ్ సంఘ సభ్యులు బుధవారం ఘన స్వాగతం పలికారు. ఆరాధన టీవీ ఆధ్వర్యంలో ఇజ్రాయిల్ దేశంలోని ఏసుక్రీస్తు జన్మస్థలాన్ని రాజు దర్శించారు. అనంతరం సువార్తరాజు ను ఘనంగా సన్మానించారు.

సాగుపై అవగాహనతో అధిక దిగుబడి

ప్రజాశక్తి - పెద్దాపురం

పామాయిల్ తోటల పెంపకంపై రైతాంగం అవగాహన పెంచుకోవడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చనిఉద్యాన వన శాఖ అధికారి ఎస్.సుజాత అన్నారు. బుధవారం మండలంలోని కొండపల్లిలో అరిగెల కొండబాబు పామాయిల్ తోటలో మండల ఉద్యానవన శాఖ, పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన పామాయిల్ రైతుల అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. బిందు సేద్యం ద్వారా తక్కువ నీటి వసతితో అధిక దిగుబడులు సాధించవచ్చున్నారు. తెల్ల దోమ నివారణకు అధికారులు సూచించిన విధంగా మందులు వినియోగించాలన్నారు. పతంజలి ఫుడ్స్ పరిశ్రమ డిజిఎం డి.రవీంద్ర మాట్లాడుతూ ఎరువుల యాజమాన్యంపై రైతులు అవగాహన పెంచుకోవాలన్నారు. గెలల కోత, గెలల నాణ్యత అంశాలపై రైతులకు అర్థమయ్యే రీతిలో వివరించారు. ఈ సదస్సులో పతంజలి ఫుడ్స్ పరిశ్రమ మేనేజర్ కె.వెంకటేశ్వరరావు, ఫీల్డ్ ఆఫీసర్ డిఎల్.వెంకటేశ్వరరావు, క్లస్టర్ ఇన్‌ఛార్జి ఎం.వెంకటసాయి తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో పాల్గొన్న పామాయిల్ రైతులు

తుది ఘట్టానికి మహిళా హాకీ ఛాంపియన్‌షిప్

ప్రజాశక్తి-కాకినాడ కార్పొరేషన్

కాకినాడ జిల్లా ప్రాధికార సంస్థ మైదానంలో జరుగుతున్న 13వ ఇండియా సీనియర్ మహిళ హాకీ పోటీలు తుది ఘట్టానికి చేరుకున్నాయి. బుధవారం ముగిసిన లీగుల మ్యాచ్‌లతో క్వార్టర్స్‌లో 8 రాష్ట్రాలు చోటు దక్కించుకున్నాయి. బుధవారం చివరి లీగల్ మ్యాచ్‌లు అన్నీ ఏకపక్షంగా సాగాయి. మహారాష్ట్ర, తమిళనాడు మధ్య జరిగిన మ్యాచ్‌లలో 8 గోల్స్ సాధించి మహారాష్ట్ర టీమ్ విజయం సాధించగా శాలిని భగవాన్ ప్లేయర్‌ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకుంది. పాండిచ్చేరి అండమాన్ నికోబార్ మధ్య జరిగిన మ్యాచ్‌లో పాండిచ్చేరి 12 గోల్స్ సాధించి విజయం సాధించింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ ఆగ్నేష్ దక్కించుకుంది.



మధ్యప్రదేశ్, ఢిల్లీ మధ్య మ్యాచ్

జూనియర్ సివిల్ జడ్జిగా బుల్లెమ్మ

ప్రజాశక్తి - పెద్దాపురం



పెద్దాపురం అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జిగా బుల్లెమ్మ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు విధులు నిర్వహించిన జి.హర్షవర్ధన్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం నూతన మెజిస్ట్రేట్ బుల్లెమ్మ బార్ అసోసియేషన్ హాలులో న్యాయవాదులను పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వేదుల సుబ్రహ్మణ్యం(మణి), కందుల కుమార్, సీనియర్ న్యాయవాదులు గన్నంరాజు సత్యనారాయణ, కెవి.చలం, చావలి కృష్ణారావు, తటవర్తి సత్యనారాయణ, మడికి రాంబాబు, కెవి.రాయుడు తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథకంలో రాగి జావ

ప్రజాశక్తి- కరప

ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా ప్రభుత్వ స్కూళ్లలో చదువుతున్న విద్యార్థులకు రాగిజావ అందించనున్నారని ఎంఇఒ కెవి.కష్ణవేణి అన్నారు. బుధవారం మధ్యాహ్న భోజన అసిస్టెంట్ పథక సంచాలకులు నాగేశ్వరరావు పాల్గొని రాగిజావ పథకాన్ని ప్రారంభించారు. మంగళవారం, గురువారం, శనివారం ఉదయం 8:45 నిమిషాలకు పిల్లలకు ఈ రాగిజావను అందిస్తామని కష్ణవేణి తెలిపారు. దీనివల్ల పిల్లల్లో పోషక ఆహార లోపానికి, ఎదుగుదలకు ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వడ్డి వెంకటేశ్వరరావు, శ్రీరామ్, వీరభద్రావతి, అలీమ్, ప్రియవాణి, అనిత, పలక రాజు, రాజబాబు పాల్గొన్నారు.

వినియోగదారుల చట్టంపై అవగాహన

ప్రజాశక్తి- పెద్దాపురం

స్థానిక రామారావు పేటలోని 14, 15 వార్డుల సచివాలయంలో బుధవారం సచివాలయాల సిబ్బంది, వాలంటీర్లకు వినియోగదారుల చట్టం-2019పై అవగాహన సదస్సు నిర్వహించారు. వినియోగదారుల సంఘం అధ్యక్షులు భళ్లమూడి సూర్యనారాయణ మూర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వినియోగదారుల చట్టంపై అవగాహన పెంచుకుని తమ పరిధిలోని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మోసాలకు గురైన వినియోగదారులు కన్జ్యూమర్ కమిషన్ ద్వారా న్యాయం పొందవచ్చన్నారు. వినియోగదారులకు న్యాయం చేసేందుకు మూడంచెల కోర్టులు ఉన్నాయన్నారు. ఈ సదస్సులో సచివాలయ కార్యదర్శి ఏడుకొండలు, వినియోగదారుల సంఘం కార్యదర్శి ఎం.భాస్కర్ రావు, సభ్యులు కెవిపి.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న సూర్యనారాయణ మూర్తి

బ్యాంక్ లింకేజీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

నవరత్నాలు, పేదలందరికీ ఇళ్ల పథకంలోని గృహ నిర్మాణ లబ్ధిదారులకు రూ.35 వేల బ్యాంకు లింకేజీ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ కె.రమేష్ ఆదేశించారు. స్థానిక కార్పొరేషన్ కార్యాలయంలో బుధవారం కొమరగిరి లేఅవుట్‌లో గృహనిర్మాణ ప్రగతిపై అదనపు కమిషనర్ సిహెచ్ నాగనరసింహారావుతో కలిసి హౌసింగ్, ప్రత్యేకాధికారులు, ఇతరశాఖల అధికారులతో కమిషనర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహ నిర్మాణాల కోసం సుమారు 9,416 మంది అగ్రిమెంట్లు పూర్తి చేసుకోగా, 3,300 ఇళ్ల గ్రౌండింగ్‌లో ఉన్నాయన్నారు. వీటికి సంబంధించి గృహనిర్మాణ లబ్ధిదారులుగా ఉన్న 4,536 మంది గృహనిర్మాణ లబ్ధిదారులకు రూ.35 వేల చొప్పున బ్యాంకు లింకేజీ ప్రక్రియ పూర్తయ్యిందని, మిగిలిన 5 వేల మందికి త్వరితగతిన లింకేజి ప్రక్రియ పూర్తయ్యేలా బ్యాంకర్లతో చర్చించాలని సూచించారు. అలాగే ఎమినిటి కార్యదర్శులు జియోట్యాగింగ్‌తోపాటు ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లింపు ప్రక్రియపై ప్రత్యేక దష్టిపెట్టాలన్నారు. సిఒలు కూడా ఈ అంశంపై నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా గృహనిర్మాణాల ప్రక్రియ వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా అంశాలపై స్పెషల్ ఆఫీసర్లు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని సూచించారు. అదనపు కమిషనర్ నాగనరసింహారావు మాట్లాడుతూ గృహ నిర్మాణాలకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తున్నందున దీనిపై లక్ష్యసాధన దిశగా ప్రగతి సాధించాలన్నారు.

మోహన్ కుటుంబానికి దొరబాబు పరామర్శ

ప్రజాశక్తి -సామర్లకోట

మున్సిపల్ కౌన్సిలర్ జట్ల మోహన్ తండ్రి సుబ్బారావు ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబాన్ని బుధవారం హౌసింగ్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ దవులూరి దొరబాబు పరామర్శించారు. ఈ కార్యకమంలో ఆవాల లక్ష్మీనారాయణ, సేపేని సురేష్, యార్లగడ్డ జగదీష్, మేకా శ్రీను, శెట్టిబత్తుల దుర్గ తదితరులు పాల్గొన్నారు.


పరామర్శిస్తున్న దొరబాబు తదితరులు

తల్లిదండ్రులకు బాలిక అప్పగింత

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

బాలిక కిడ్నాప్ కేసులో ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. బాలికను తల్లిదండ్రులకు అప్పగించారు. ఎస్ఐ కె.రామారావు తెలిపిన వివరాల మేరకు వేలివెన్నులో ఒక ప్రైవేట్ కళాశాలలో బాలిక విద్యనభ్యసిస్తోంది. ఆమెను ప్రేమ పేరుతో ఇద్దరు నమ్మించారు. ఆదివారం పేరెంట్స్ విజిటింగ్ కోసం ఔటింగ్ ఇవ్వగా బీహార్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులు బాలికను తీసుకెళ్లారు. దీనిపై కిడ్నాప్ కేసు నమోదైంది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఉండ్రాజవరం ఎస్ఐ ఆధ్వర్యంలో రెండు బృందాలుగా ఏర్పడి గాలించారు. నిందితులను పట్టుకుని బాలికను తల్లిదండ్రులకు అప్పగించారు. కేసును వెంటనే చేదించిన ఎస్ఐ, ఎఎస్ఐ ప్రసాద్‌రావు, హెచ్‌సిలు జ్యోతిబాబు, బుజ్జి, కానిస్టేబుల్స్‌ను డిఎస్‌పి అభినందించారు.


దుకాణంను ప్రారంభిస్తున్న ఎస్ఐ రామారావు.

ఉండ్రాజవరంలో మందుల దుకాణం పారంభం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ఉండ్రాజవరంల నూతనంగా ఏర్పాటు చేసిన మందుల దుకాణాన్ని ఎస్ఐ కె.రామారావు బుధవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఫార్మసీ సేవలు గ్రామీణ ప్రాంతాల్లోనూ అభివృద్ధి చెందాలన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఫార్మసీ ఎగ్జిక్యూటివ్స్ షరీఫ్, కె.రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

టిడిపి బలోపేతానికి కృషి

ప్రజాశక్తి-మండపేట

నియోజవర్గంలో టిడిపి శ్రేణులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఎమ్ఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. బుధవారం ఆయన నివాసంలో పార్టీ మండల అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్ ఇన్ ఛార్జ్, నాయకులతో శుక్రవారం ఏలూరులో నిర్వహించే జోన్-2 సమావేశంపై చర్చించారు. వేగుళ్ల మాట్లాడుతూ పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాలైన ఇదేం-ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి బూత్ కన్వీనర్ల క్లస్టర్, యూనిట్ ఇంచార్జ్ లతో సమన్వయంతో ఇంటింటికి వెళ్లి త్వరగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ డిసిఎంఎస్ చైర్మన్ రెడ్డి ప్రసాద్, మాజీ జిల్లా గ్రంథా లయ సంస్థ చైర్మన్ నల్లమిల్లి వీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దాడులపై టిడిపి నాయకుల ఖండన

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

రాష్ట్రంలో దౌర్జన్య పాలన సాగుతోందని ప్రభుత్వ దాడులను టిడిపి ఎస్‌సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొలమూరి ధర్మపాల్ బుధవారం ఒక ప్రకటనలో ఖండించారు. ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో వైసిపి తగిన మూల్యం చెల్లించుకుంటుందని హెచ్చరించారు. ప్రభుత్వం దాడులను తక్షణమే ఆపాలని లేకుంటే భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందన్నారు.


అగ్ని ప్రమాద బాధితులకు సాయం



బాధితులకు సాయం అందిస్తున్న గిరజాల బాబు, స్టాలిన్

ప్రజాశక్తి - కడియం

కడియం మండలంలో సంభవించిన వేర్వేరు అగ్ని ప్రమాదాల్లో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలకు బాధ్యత సేవా సంస్థ చేయూతనందించింది. వ్యవస్థాపక అధ్యక్షులు గిరజాల బాబు ఆధ్వర్యంలో జేగురుపాడు పంచాయతీ పరిధిలో ఉన్న పాములమెట్ట కాలనీలో బుధవారం అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు వంట పాత్రలు, బియ్యం, నిత్యావసర వస్తువులు, దుస్తులు పంపిణీ చేశారు. అలాగే కడియపులంక పంచాయతీ పరిధిలో ఉన్న దోసాలమ్మ కాలనీలో అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు సామగ్రి అందించారు. జేగురుపాడు సర్పంచ్ యాదల సతీష్ చంద్ర మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా బాధ్యత సేవా సంస్థ ఆధ్వర్యంలో గిరజాల బాబు అగ్ని బాధితులకు మానవత్వంతో చేస్తున్న సేవలను ప్రశంసించారు. గిరజాల బాబు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకునే తత్వం అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఈలి గోపాలం, ఎంపిటిసి మాజీ సభ్యులు రంపం గోపాలకృష్ణ, కె.బాబులు, ఎం.మహేష్, ఎ.వెంకట్రావు, బి.అన్న వరం, సర్కార్ భాష, కె.బాలాజీ తదితరులు పాల్గొన్నారు.


గ్రామ దేవత ఉత్సవ కమిటీ సమావేశం

మోదుగులమ్మ జాతరకు ముహూర్తం

ప్రజాశక్తి - తాళ్లపూడి

తాళ్లపూడి ప్రజలు ప్రతి ఐదేళ్లకోశారి చేసుకునే గ్రామ దేవత మోదుగులమ్మ జాతర ఏప్రిల్ 23, 24, 25 తేదీల్లో ఘనంగా నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు తెలిపారు. ఉత్సవాల నిర్వహణకు కార్యాచరణ రూపొందించేందుకు బుధవారం సాయంత్రం గ్రామదేవత ఆలయం వద్ద ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, మాజీ ప్రజాప్రతినిధులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఏప్రిల్ 25న గ్రామ దేవతకు నైవేద్యాలు అందజేయడంతో ఉత్సవాలు ముగుస్తాయని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ నామన పరమేశ్వరరావు, పారిశ్రామికవేత్త సింహాద్రి జనార్ధనరావు, బిసి నాయకులు నక్కా చిట్టిబాబు, బి.వెంకటేశ్వరరావు, పోసిబాబు తదితరులు పాల్గొన్నారు.

బిసిలకు అధిక ప్రాధాన్యత

ప్రజాశక్తి - గోపాలపురం

ముఖ్యమంత్రి జగన్ అన్ని పదవుల్లో బిసిలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, ఇది హర్షణీయమని బిసి చైతన్య సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెలగల దుర్గారావు అన్నారు. బుధవారం గోపాలపురంలో బిసి చైతన్య సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఇటీవల ద్వారకాతిరుమల వెంకటేశ్వర స్వామి దేవస్థానం డైరెక్టర్‌గా నియమితులైన తానింకి గంగరాజుని ఘనంగా సత్కరించారు. అనంతరం నాయకులు మాట్లాడారు. 18 ఎంఎల్‌సి స్థానాల్లో 11 స్థానాలను బిసిలకు ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేశారు. మండల, జిల్లా పరిషత్, కార్పొరేషన్లనలోనూ బిసిలకు అగ్రస్థానం ఇచ్చారన్నారు. నామినేషన్లలో పదవుల్లోనూ, దేవస్థాన కమిటీల్లోనూ అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిన ఘనత బిసిలకే దక్కిందన్నారు. తానింకి సత్యనారాయణ మాట్లాడుతూ బిసిలకు అధికప్రాధాన్యతనిస్తున్న సిఎం జగన్‌కు, స్థానిక ఎంఎల్ఎ తలారి వెంకట్రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పడమటి సత్యనారాయణ, డి.ముత్తయ్యనాయుడు, వి.శశికుమార్, టి.సత్యనారాయణ, బి.వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.


నిరసన తెలుపుతున్న తపాలా ఉద్యోగులు,సిబ్బంది

3వ రోజుకు తపాలా ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

తపాలా ఉద్యోగుల నిరసన బుధవారం నాటికి 3వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా తపాల ఉద్యోగల సంఘం కార్యదర్శి బి.కొండబాబు మాట్లాడారు. అధికారులు బెదిరింపు దోరణిని విడనాడాలన్నారు. ఉద్యోగులపై వేదింపులు ఆపాలని డిమాండ్ చేశారు. ప్రజలకు సేవ చేయడానికి తపాలా ఉద్యోగులు ఎప్పుడూ ముందుంటారన్నారు. ఎప్పటికప్పుడు విధిస్తున్న కొత్త ఖాతాల లక్ష్యాలను ఉద్యోగులు చిత్తశుద్ధితో పనిచేస్తున్నా అనువుగాని టార్గెట్స్ విధించి వేధిస్తున్నారని విమర్శించారు. ఉద్యోగులు నిరసన చేస్తున్నప్పటికీ అధికారులు మాత్రం లక్ష్యాలు పూర్తి చేయాల్సి ఒదేనంటూ ఒత్తిడి తెస్తున్నారన్నారు. సిబ్బంది ఐక్యంగా ఈ విధానాలను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నాయకులు యుజి.ప్రకాష్, జెవి.సతీష్, ఎవి.నరసింహారావు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత

ప్రజాశక్తి - గోపాలపురం

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఆంగ్ల అధ్యాపకులు ఈదూరి గంగరాజు తన సొంత ఖర్చులతో స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ పి.రఫిక్ అహ్మద్, అధ్యాపకులు గంగరాజును అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్, గోవాడ జాన్‌పీటర్, జి.నిర్మలకుమారి, పి.రత్నకుమారి, ఎంవిడి.భవాని, జి.అప్పారావు, కె.అప్పాజీ, దుర్గ పాల్గొన్నారు.

ఘనంగా కవలల దినోత్సవం

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అమలాపురం పట్టణంలోని స్థానిక వాగ్దేవి ఇంగ్లిష్ మీడియం పాఠశాల్లో బుధవారం కవలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ శ్రీరామ చంద్రమూర్తి కవల పిల్లలైన విద్యార్థులను అభినందించారు. **కొత్తపేట** విద్యా బాల మందిర్ హైస్కూల్లో కవలలు దినోత్సవాన్ని నిర్వహించారు.